# ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలి

- సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్) ఎన్ బలరాం
- 11 ఏరియాల్లో ఉత్సాహంగా హరితోత్సవం
- మొక్కలు నాటిన జీఎంలు



రామగిరి : మొక్క నాటుతున్న జీఎం సుధాకర్‌రావు, సింగరేణి భవన్‌లో మొక్క నాటి నీళ్లు పోస్తూ హరితోత్సవాన్ని ప్రారంభిస్తున్న సంస్థ డైరెక్టర్

రామగిరి, జూన్ 19 : సమస్త ప్రాణుల మనుగడ కోసం, పుడమి భవిత కోసం ప్రతి కార్మికుడు కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్, పర్సనల్) ఎన్ బలరాం పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా సీఎండీ ఆదేశాల మేరకు సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్క నాటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణలో చేపట్టిన హరితహారం ప్రపంచంలోనే అతి పెద్ద పర్యావరణ హిత కార్యక్రమమని తెలిపారు. ఆయన స్ఫూర్తిగా ఎంపీ సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ కూడా ప్రపంచ వ్యాప్తంగా పచ్చదనంపై అవగాహన కలిగించిందన్నారు. సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు గడిచిన 8 విడుతల్లో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 5.71 కోట్ల మొక్కలు నాటామన్నారు. కో-ఆర్డినేషన్ జీఎం ఎం సురేశ్ మాట్లాడుతూ.. సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ ఎన్ బలరాం ఒక్కరే స్వయంగా 16 వేల మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన సారథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం ఒక అదృష్టం గా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గను ల సలహాదారు డీఎన్‌ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్జీ-1 ఏరియాలో..

గోదావరిఖని, జూన్ 19 : ఆర్జీ-1 ఏరియాలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏరియా సెంట్రల్ నర్సరీలో జీఎం చింతల శ్రీనివాస్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఉద్యోగ విరమణ పొందిన శశిధర్ రాజ్, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంత రావు హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రాంమోహన్, డీజీఎం నవీన్, అభిలాష్, రామ్మూర్తి, ఆంజనేయులు, ప్రసాద్, శివ నారాయణ, రాజం, మదన్‌మోహన్, సారంగపాణి, చక్రవర్తి, దాసరి శ్రీనివాస్, వీరారెడ్డి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

### ఇందారంఖని ఓసీపీపై..

జైపూర్, జూన్ 19: శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారంఖని ఓపెన్‌కాస్టు గనిపై కార్మికులు, అధికారులతో కలిసి జీఎం సంజీవరెడ్డి మొక్కలు నాటారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలోభాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీలో హరితోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇందారం ఉపరితల గని ఆవరణలో 500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదీర్, ఏరియా ఇంజినీర్ పీ రమేశ్ బాబు, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఎం శ్రీనివాస్, పురుషోత్తమ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఏజెంట్ ఏవీ రెడ్డి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, డీజీఎంలు అరవింద రావు, చిరంజీవులు, పిట్ కార్యదర్శులు రత్నాకర్ రెడ్డి, గడ్డం మల్లన్న, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటి సంరక్షించాలి

రామగిరి, జూన్ 19 : ప్రతి కార్మికుడు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆర్జీ-3 జీఎం ఎస్ సుధాకర్ రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో మొక్కలు నాటారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జీఎం హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, అధికారులు ఎం నరేందర్, రఘుపతి, ఎలీషా, సీతారామం, శ్రీనివాసులు, జైనుల్లాబుద్దీన్, విలాస్ శ్రీనివాస్, పద్మరాజు, ఐలయ్య, రాజేశ్వరి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### సీసీసీ నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, జూన్ 19: సీసీసీ నస్పూర్‌లో హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెయిన్ బో పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, నస్పూర్ మున్సిపల్ చైర్పన్ ఈసంపల్లి ప్రభాకర్ హాజరై 150 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, కుర్మిళ్ల అన్నపూర్ణ, బేడికె లక్ష్మి, జలీన్ హైమద్, కోడూరి లహరి-విజయ్, పంబాల గంగాఎర్రయ్య, కోఆప్షన్ సభ్యుడు నాసర్, కమిషనర్ తన్వీరు రమేశ్, పాఠశాల కరస్పాంటెండెంట్ చెన్నూరి అమాన్‌ప్రసాద్, ప్రిన్సిపాల్ రజని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌కే-7గనిపై..

శ్రీరాంపూర్, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా ఆర్‌కే-7గనిలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జీఎం సంజీవరెడ్డి, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, యూనియన్ బ్యాంకు అధికారులతో కలిసి గని ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### గోలేటి ఎస్‌టీపీపీలో..

రెబ్బెన, జూన్ 19: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఎస్‌టీపీ సమీపంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి ఎస్ఓటూ జీఎం ఉమాకాంత్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఏజీఎం తిరుమల్‌రావు, డీజీఎం(సివిల్) సతీశ్‌బాబు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహరా, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామారావు, పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు, ఈఈ(సివిల్) రాజేంద్రప్రసాద్, జూనియర్ ఫారెస్ట్ అధికారి నవీన్, ఎన్విరాన్‌మెంట్ అధికారి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.


గోదావరిఖని : మొక్కలు నాటుతున్న జీఎం శ్రీనివాస్


జైపూర్ : ఇందారం గనిపై మొక్క నాటుతున్న జీఎం సంజీవరెడ్డి


రెబ్బెన : గోలేటి లో మొక్కకు నీరు పోస్తున్న జీఎం దేవేందర్

## శ్రీరాంపూర్‌లో స్వచ్ఛతా పక్వాడా


వర్క్‌షాప్ పరిసరాలను శుభ్రం చేస్తున్న అధికారులు, కార్మికులు

శ్రీరాంపూర్, జూన్ 19: శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాపులో సోమవారం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని చేపట్టారు. వర్క్‌షాపు ఆవరణలోని పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని అధికారులు, కార్మికులు తొలగించి శుభ్రం చేశారు. వర్క్‌షాపు డీజీఎం చంద్రశేఖర్ రెడ్డి, ఇంజినీర్లు సిరికొండ మల్లయ్య, రాకేశ్ రెడ్డి, రవికుమార్, ఫోర్‌మెన్లు బ్రహ్మచారి, మోహన్, ఒల్లాల రవి, శ్రీనివాస్, మహేశ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'కేకే-5 గని' ప్రజాభిప్రాయ సేకరణ

మందమర్రి, జూన్ 19 : మందమర్రి ఏరియాలోని కేకే-5 గని విస్తరణ ప్రాజెక్టుపై మంగళవారం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని సిఐఎస్ఎఫ్ క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించనున్నట్లు జీఎం జీ మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు, యూనియన్ల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను చెప్పాలని కోరారు.

## ఉద్యోగానికి హాజరైతే ప్రయోజనం


కౌన్సెలింగ్ ఇస్తున్న ఇన్‌చార్జి ఎస్ఓటూ జీఎం ఉమాకాంత్

రెబ్బెన, జూన్ 19: సింగరేణిలో విధులు నిర్వహించే ఉద్యోగులు నిత్యం ఉద్యోగానికి హాజరైతే వారి కుటుంబానికే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి ఎస్ఓటూ జీఎం ఉమాకాంత్ అన్నారు. గోలేటి జీఎం కార్యాలయంలో ఉన్న కాన్ఫరెన్స్‌హాల్‌లో గైర్హాజరీ ఉద్యోగులకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉద్యోగులు ప్రతిరోజూ విధులకు హాజరై సంస్థ ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైసీఎంఓ శౌరి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు, సీనియర్ పీవో కిరణ్‌కుమార్, టీబీజీకేఎస్ జీఎం కార్యాలయ పిట్ కార్యదర్శి గడ్డం రవీందర్ పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ


చెక్కు అందజేస్తున్న శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్/మంచిర్యాల అర్బన్, జూన్ 19: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన శ్రీరాంపూర్ ఏరియా ఆర్‌కే-7గని కార్మికుడు మోరె రమేశ్ కుటుంబానికి మంజూరైన ప్రమాదబీమా చెక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు అప్పర్ణరెడ్డి, మురళీకృష్ణారావుతో కలిసి జీఎం సంజీవరెడ్డి అందజేశారు. సోమవారం గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుడి తల్లిదండ్రులు ప్రవీల-రాజయ్యకు రూ.74 లక్షల ప్రమాదబీమా చెక్కును పంపిణీ చేశారు. కార్పొరేట్ సాలరీ అకౌంట్ విధానాన్ని అమల్లోకి తీసుకురావడానికి కృషి చేసిన సింగరేణి డైరెక్టర్(పా) బలరామ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఏజెంట్ ఏవీ రెడ్డి, గని మేనేజర్ సాయిప్రసాద్, గ్రూప్ ఇంజినీర్ రాజా రవిచరణ్, రక్షణాధికారి రవిశంకర్, సీనియర్ పీవో కాంతారావు, సంక్షేమాధికారి సంతన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి మెండె వెంకటి, వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1లో 3డీ లేజర్ స్కాన్ ట్రైనింగ్


మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని, జూన్ 19 : ఆర్జీ-1 జీఎం కార్యాలయం సర్వే విభాగానికి సంబంధించి 3డీ లేజర్ స్కానర్ వాడకంపై శిక్షణ తరగతులను జీఎం చింతల శ్రీనివాస్, కార్పొరేట్ జీఎం గోవర్ధన రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఓబీ, బొగ్గు పరిమాణాన్ని కొలిచేందుకు టోటల్ స్టేషన్ పరికరంతో దాదాపు 8 నుంచి 10 రోజుల సమయం పట్టేదన్నారు. కాలానుగుణంగా ఆధునిక టెక్నాలజీని అప్‌డేట్ చేసుకుంటూ 3డీ లేజర్ స్కానర్ ఉపయోగించి కచ్చితమైన సర్వే కొలతలను సులభతరంగా తక్కువ సమయంలో తీసుకోవచ్చన్నారు. ఒక్కో స్కానర్‌కు సుమారు రూ.2.5 కోట్ల వ్యయం ఉంటుందని, ఇప్పటికే కంపెనీలో 3 డీ లేజర్ స్కానర్లు ఉన్నప్పటికీ మరో మూడు అదనంగా తీసుకున్నట్లు చెప్పారు. కొత్తగూడెం, బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలో సర్వే అధికారులు స్కానర్ ఉపయోగించి ఓసీపీల్లో ఓబీకి సంబంధించి కొలతలు ఎలా తీయాలో తెలుసుకొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రభాకర్, రాఘవేంద్ర రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్తా..


రెస్క్యూ సిబ్బందితో ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్ కాలనీ, జూన్ 19 : ఆర్జీ-2 డివిజన్‌లోని రెస్క్యూ సమస్యలను టీబీజీకేఎస్ కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆర్జీ-2 ఏరియాలోని రెస్క్యూను సందర్శించారు. ఈ సందర్భంగా రెస్క్యూ సభ్యులను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెస్క్యూ సభ్యులపై అధిక పని భారం పడుతుందని, పని వేళలు కూడా ఎక్కువగా ఉంటున్నాయని వాపోయారు. జనవరి, 26, ఆగస్టు 15, సింగరేణి డే లాంటి కార్యక్రమాల్లో రెస్క్యూ పని చేస్తున్న వారిలో ప్రతిభావంతులకు అవార్డు ఇచ్చి గౌరవించాలని, ఓసీపీ-3 విస్తరణలో భాగంగా స్టేషన్ ఆవరణలో ఉన్న కొన్ని క్వార్టర్స్‌ని తొలగించారని తెలిపారు. ఆయన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ సింగరేణి యాజమాన్యంతోపాటు టీబీజీకేఎస్ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పందుల పోచాలు, జక్కుల కిషన్ రావు, గజవేణి శ్రీనివాస్, భగవత్, శ్రీరామ్, కళాధర్, సల్ల శ్రీకాంత్, సురేందర్, ఎండీ నవాజ్, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.